




# విజయ ఇంజినీరింగ్ కళాశాలలో
# అంబరం తాకిన అవిష్కార్ 2026 సంబరం

## కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

విజయ ఇంజినీరింగ్ కళాశాలలో అత్యంత వైభవంగా నిర్వహించిన "అవిష్కార్ 2ఖ26" రెండు రోజుల జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం మరియు సాంస్కృతిక మహోత్సవం రెండవ రోజు (ఫైనల్ డే) విశేషంగా, ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకవిత పారుపల్లి ఎర్ర, అతిథులు మరియు భారీ సంఖ్యలో విద్యార్థులు, హాజరై ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా "దీవానా" సినిమా టీమ్



హాజరై కార్యక్రమానికి కొత్త ఉత్సాహాన్ని నింపింది. అలాగే "మేరకీ బ్యాండ్ ట్రూప్" వారి లైవ్ మ్యూజిక్ ప్రదర్శనలతో ప్రేక్షకులను ఉర్రూత లూగించి, పాటలతో అందరినీ అల రించింది. విద్యార్థులు ఈ ప్రదర్శనలను ఎంతో ఆస్వాదిం చారు. రెండవ రోజు సాంకే తిక పోటీలు, ప్రాజెక్ట్ ప్రదర్శనలు, వర్క్‌షాప్‌లు విజయ వంతంగా నిర్వహించ బడ్డాయి. వివిధ కళాశా లల నుండి వచ్చిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ పోటీపడారు. సాంస్కృతిక కార్యక్ర మాల్లో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, గీతాలు, వినోదాత్మక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమం చివర్లో అకడ మిక్, టెక్నికల్, క్రీడలు మరియు



సాంస్కృతిక పోటీలలో విజేతలు మరి యు రన్నర్స్‌కు బహుమతులు ప్రదానం చేయబ డింది. విజేతలను అభినందిస్తూ నిర్వాహకులు వారి ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భం గా ముఖ్య అతిథి శ్రీకవిత పారుపల్లి ఎర్ర ప్రసంగిస్తూ, విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకో వాలని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్య త్తులో ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని పేర్కొన్నారు.

అలగే కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్ ప్రసంగిస్తూ విద్యార్థులు ఇలాంటి వేదికలను వినియోగించుకుని తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని సూచిం చారు. వైస్ చైర్మన్ పారుపల్లి విజయలక్ష్మి కిరణ్ కుమార్ విద్యార్థుల ప్రతిభను ప్రశం సిస్తూ, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధిం చాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ డా.వి చిన్న య్య మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు విద్యా ర్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహద పడ తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్‌పర్సన్ పారుపల్లి విజయ లక్ష్మి కిరణ్‌కు మార్, ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్ డాక్టర్ డి.శ్రీనివాసరావు, ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా, డాక్టర్ పి. హరి ప్రసాద్ మరియు వివిధ విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.